## శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం

### అడ్మిన్  ఆఫీసు , ములుగు (గ్రామం & మండలం), సిద్దిపేట్ జిల్లా – తెలంగాణ

# తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలు

**30-07.2026 నుండి 05-08-2026**

**గత మూడు రోజుల వాతావరణం**

గత మూడు రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో కొన్ని చోట్ల మోస్తరు నుండి భారీ వర్షాలు కురిశాయి. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో మబ్బులతో కూడిన ఆకాశం కొనసాగడంతో పాటు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు నమోదయ్యాయి. దీంతో పగటి ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గాయి. గరిష్ట ఉష్ణోగ్రతలు 32°C to 35°C మధ్య, కనిష్ట ఉష్ణోగ్రతలు 23°C - 25°C మధ్య నమోదయ్యాయి.

**రాబోయే ఐదు రోజుల వాతావరణ సూచన**

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం పగటి ఉష్ణోగ్రతలు 31 నుండి 34 డిగ్రీల సెల్సియస్ మధ్య రాత్రి ఉష్ణోగ్రతలు 22 నుండి 24 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.**

**మొదటి రోజు** (**30/07/2026 08:30** గంటల నుండి **31/07/2026 08:30** గంటల వరకు)

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది." బలమైన ఉపరితల గాలులు (**30—40** కి.మీ./గంట వేగంతో) తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వీచే అవకాశం ఉంది.

**రెండవ రోజు** (**31/07/2026 08:30** గంటల నుండి **01/08/2026 08:30** గంటల వరకు)

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది." బలమైన ఉపరితల గాలులు (**30—40** కి.మీ./గంట వేగంతో) తెలంగాణ రాష్ట్రంలోని అక్కడక్కడ వీచే అవకాశం ఉంది.

**మూడవ రోజు** (**01/08/2026 08:30** గంటల నుండి **02/08/2026 08:30** గంటల వరకు)

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది." బలమైన ఉపరితల గాలులు (**30-40** కి.మీ./గంట వేగంతో) తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వీచే అవకాశం ఉంది.

**నాలుగవ రోజు (02/08/2026 08:30 గంటల నుండి 03/08/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది." హెచ్చరికలు లేవు.

**ఐదువ రోజు** (**03/08/2026 08:30** గంటల నుండి **04/08/2026 08:30** గంటల వరకు)

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది." హెచ్చరికలు లేవు.

**కూరగాయలు**

- కూరగాయల తోటల్లో నీరు నిల్వకుండా చూసుకోవాలి. నీరు నిల్వ ఉండడం వల్ల వేరు కుళ్లు, వడలు తెగులు, నారు కుళ్ళు వంటి నేల ద్వారా వ్యాపించే తెగులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది.
- ప్రస్తుతం వర్షాలు కురుస్తునందున నత్రజని (యూరియా) ఎరువులను వేయడం వాయిదా వేయాలి.
- టమాటా మరియు తీగజాతి కూరగాయల పంటలకు కర్రలు లేదా తాళ్లతో ఊతం ఏర్పాటు చేయాలి.
- నర్సరీలో నారు కుళ్ళు తెగులు నివారణకు, లక్షణాలు కనిపించిన వెంటనే మెటలాక్సిల్ + మ్యాంకోజెబ్ 72% WP @ 2.5 గ్రాములు/లీటరు నీరు లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ @ 3 గ్రాములు/లీటరు నీరు కలిపి నర్సరీ మడులలో డ్రెంచింగ్ చేయాలి.
- అధిక తేమ మరియు తరచూ కురిసే వర్షాల వల్ల ఆకు మాడు తెగులు, బ్యాక్టీరియల్ ఆకు మచ్చ తెగులు, పక్షి కన్ను తెగులు, బూడిద మరియు బూజు తెగులు మరియు పండ్ల కుళ్లు వంటి తెగుళ్లు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. వర్షం లేని సమయంలో మ్యాంకోజెబ్ 75% WP @ 2 గ్రాములు/లీటరు నీరు లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ 50% WP @ 3 గ్రాములు/లీటరు నీరు కలిపి నివారణ చర్యగా పిచికారీ చేయాలి.
- పంటలను తరచూ పరిశీలిస్తూ, పేను పురుగులు, తెల్లదోమలు, తామర పురుగు, కాయతొలిచే పురుగులు వంటి రసం పీల్చు పురుగుల ఉధృతిని గమనించాలి. రసం పీల్చే పురుగుల పర్యవేక్షణ మరియు నియంత్రణ కోసం ఎకరాకు 20 పసుపు రంగు మరియు 20 నీలం రంగు జిగురు అట్టలను ఏర్పాటు చేయాలి.
- పురుగుల ఉధృతి ఆర్థిక నష్ట స్థాయిని (ETL) మించినప్పుడు, ఇమిడాక్లోప్రిడ్ 17.8 SL @ 0.3 మి.లీ./లీటరు నీరు లేదా థియామెథాక్సామ్ 25 WG @ 0.25 గ్రాములు/లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- టమాటా మరియు మిరప పంటల్లో కాయతొలిచే పురుగుల నివారణకు, ఎకరాకు 5 ఫెరోమోన్ ట్రాప్స్ ఏర్పాటు చేయాలి. అలాగే పురుగు సోకిన కాయలను సేకరించి నాశనం చేయడం ద్వారా పురుగు వ్యాప్తిని తగ్గించవచ్చు.
- మిరప
  - ➢ ఎత్తైన, నీరు నిల్వ కాకుండా ఉండే నర్సరీ మడులను ఏర్పాటు చేసి, విత్తన శుద్ధి చేపట్టి, సరైన నీటి పారుదల కల్పించడం ద్వారా డ్యాంపింగ్-ఆఫ్ మరియు అధిక వర్షాల వల్ల కలిగే నష్టాన్ని నివారించవచ్చు.
  - ➢ బ్లాక్ త్రిప్స్ మరియు చిల్లీ లీఫ్ కర్ల్ వైరస్‌ను తట్టుకునే హైబ్రిడ్లను ఎంపిక చేయాలి. అర్క తేజస్వి (Arka Tejaswi) హైబ్రిడ్ సాగుకు సిఫారసు చేయబడుతుంది. నర్సరీలో విత్తనాలను వరుసల పద్ధతిలో విత్తాలి.

**పండ్లు**

- **మామిడి**

  - ➢ 10 సంవత్సరాల వయస్సు గల ప్రతి చెట్టుకు బాగా చివికిన పశువుల ఎరువు (సుమారు 50 కిలోలు) ప్రతి చెట్టు పాదులో వేయాలి. అలాగే సిఫారసు చేసిన మోతాదులో యూరియా 1500 గ్రా. + సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ (SSP) 4000 గ్రా. + మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ (MOP) 1000 గ్రా. వేయాలి. కత్తిరింపులు చేసిన తర్వాత 15 రోజుల వరకు నత్రజని ఎరువులు వేయకూడదు.

- ఆకు గూడు కట్టు పురుగుల గూళ్లను వెదురు కర్రలతో దులిపి, క్లోరిపైరిఫాస్ @ 2 మి.లీ./లీటరు లేదా ఎసిఫేట్ @ 1.5 గ్రా./లీటరు చొప్పున కలిపి పిచికారీ చేయాలి.
- కాండం తొలిచే పురుగు ఉన్నట్లయితే, గట్టి ఇనుప తీగను రంధ్రంలోకి చొప్పించి పురుగును చంపాలి. అనంతరం రంధ్రంలో క్లోరిపైరిఫాస్ @ 2.5 మి.లీ./లీటరు నీటికి కలిపిన ద్రావణాన్ని లేదా పెట్రోలు లేదా అల్యూమినియం ఫాస్ఫైడ్ బిళ్లలు వేసి, రంధ్రాన్ని బంక మట్టితో మూయాలి.

- **జామ**
    - టీ దోమ మరియు గజ్జితెగులు యొక్క సంక్లిష్ట లక్షణాలు గమనించినట్లయితే, దెబ్బతిన్న పండ్లను, ఎండుపుల్లలను సేకరించి నాశనం చేయాలి మరియు తరువాత ల్యామ్డాసైహలోత్రిన్ @ 0.5-1.0 మి.లీ/లీటరు + (కార్బెండజిమ్ + మాంకోజెబ్)@ 2 గ్రా/లీ చొప్పున పిచికారీ చేయాలి.
    - తగినంత తేమ ఉంటే 05 సంవత్సరాలు ఆ పైన వయసు గల ప్రతి చెట్టుకు బాగా చివికిన పశువులఎరువు (సుమారు 75 కిలోలు) ప్రతి చెట్టుపాదులో వేయాలి మరియు సిఫారసు చేసిన మోతాదులో 545 గ్రా యూరియా + 1250 గ్రా SSP + 425 గ్రా పోటాష్వేసుకోవాలి (MOP).
- **సీతాఫలం** - నేలలో తగినంత తేమ ఉన్నట్లయితే, బాగా చివికిన పశువుల ఎరువు (50 కిలోలు) మరియు వేప పిండి లేదా ఆముదం పిండి (1 కిలో)తో చెట్టు పాదులో వేయాలి.
- **నిమ్మ మరియు బత్తాయి**
    - బత్తాయి మరియు నిమ్మలో పరిపక్వతకు వచ్చిన 'అంబేబహార్' (జనవరి – ఫిబ్రవరిలో పూత, జూలై-ఆగస్టులో కోత) పంటను కోయాలి.
    - నిమ్మలో సిట్రస్క్యాంకర్/గజ్జితెగులు గమనించినట్లయితే, తెగులు సోకిన కొమ్మలు మరియు ఆకులను తొలగించి నాశనం చేయాలి. కాపర్ ఆక్సిక్లోరైడ్ 50 WP @ 30 g + స్ట్రెప్టోసైక్లిన్ 1 g 10 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలి.

- **నేరేడు** - చెట్ల చుట్టూ నీరు నిల్వకుండా డ్రైనేజ్ ఏర్పాటు చేయాలి. అధిక తేమ ఉన్న సమయంలో తోటలను తరచూ పరిశీలించి పురుగులు, తెగుళ్లను గుర్తించాలి. సిఫార్సు చేసిన ఎరువులు మరియు మొక్కల సంరక్షణ చర్యలను వర్షాల మధ్య వచ్చే పొడి రోజుల్లో చేపట్టాలి. భారీ వర్షాలు లేదా బలమైన గాలుల వల్ల దెబ్బతిన్న కొమ్మలను కత్తిరించి తొలగించాలి. దీంతో వ్యాధుల వ్యాప్తి తగ్గుతుంది.

**ఔషధ మరియు సుగంధ మొక్కలు**

- **పసుపు మరియు అల్లం** - నీరు నిలిచిపోవడం గమనిస్తే, మురుగునీటి కాలువలు శుభ్రంగా ఉండేలా మరియు వాటి నుండి అదనపు నీరు బయటకు పోయేలా చూసుకోండి.
- **ఆయిల్ పామ్**
    - ➢ గానోడెర్మా తెగులు సోకిన ఆయిల్ పామ్ మొక్కలకు ఈ క్రింది పద్ధతులలో చికిత్స చేయాలి: ప్రొపికోనాజోల్ (ఒక్కో ఆయిల్ పామ్ మొక్కకు 40 లీటర్ల నీటిలో 80 మి.లీ. మందు కలిపి)తో నేలను తడపాలి. పైరాక్లోస్ట్రోబిన్ + టెబుకోనాజోల్ (100 మి.లీ. నీటిలో 10 మి.లీ.)తో కాండానికి ఇంజెక్షన్ చేయాలి. అనంతరం కాండానికి శస్త్రచికిత్స చేసి, కార్బెండాజిమ్ + మాంకోజెబ్ (1 లీటరు నీటిలో 10 గ్రాములు) పేస్టులా తయారు చేసి పూయాలి.
    - ➢ సంచి పురుగు, ఆకుసాలె పురుగు మరియు గొంగళి పురుగుల నివారణకు లాంబ్డా సైహలోత్రిన్ను లీటరు నీటికి 1 మి.లీ. చొప్పున కలిపి పిచికారీ చేయాలి.
    - ➢ రుగోస్ స్పైరలింగ్ తెల్లదోమను సమర్థవంతంగా అరికట్టడానికి, లీటరు నీటికి **R55** లేదా **ఇసారియా ఫ్యూమోసోరోజియా (Isaria fumosorosea)** 5 మి.లీ.తో పాటు 5 గ్రాముల సర్ఫ్ పౌడర్ కలిపి, హై-వాల్యూం స్ప్రేయర్ ద్వారా గ్రామంలోని రైతులందరూ ఒకేసారి (సమిష్టిగా) పిచికారీ చేయాలి.

**పూలు**

- **చామంతి** - నీరు నిలిచిన ప్రాంతాలలో **వేరు కుళ్ళు తెగులు నివారణకు**, లీటరు నీటికి 1 గ్రాము కార్బెంజడైమ్ లేదా లీటరు నీటికి 3 గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ కలిపి వేర్ల చుట్టూ నేలను తడపాలి.
- **బంతి** - పంటలో పురుగుల ఉధృతిని నివారించడానికి లీటరు నీటికి 4 మి.లీ చొప్పున 1% వేప నూనెను పిచికారీ చేయాలి.